## ఆర్మీ జవాన్ అదృశ్యం



భరత్

జక్రాన్‌పల్లి, నవంబర్ 1 : మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన బోండ్ల భరత్ అనే ఆర్మీ జవాన్ జాడ తెలియడం లేదని అతడి భార్య బోండ్ల సుమలత పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బెంగళూరులో ఆర్మీలో జవాన్‌గా విధులు నిర్వహించే బోండ్ల భరత్.. ఈ ఏడాది మే నెలలో తన స్వగ్రామానికి సెలవుపై వచ్చాడు. తిరిగి అదే నెలలో ఇంట్లో చెప్పి డ్యూటీకి వెళ్లాడు. జూలైలో ఇంటికి ఫోన్ చేసి మాట్లాడాడు. అనంతరం ఇప్పటివరకు ఫోన్ చేయకపోవడంతో కుటుంబీకులు అక్కడి అధికారులు, సిబ్బందిని సంప్రదించి వివరాలు అడిగారు. అతడు డ్యూటీలో రిపోర్ట్ చేయలేదని వారు సమాధానం ఇచ్చారు. దీంతో భరత్ భార్య సుమలత జక్రాన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై తిరుపతికి బుధవారం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

**PUBLIC NOTICE**

General Public/Banks/Financial Institutions, are hereby informed that my client Sri. Ginkala Venkat Reddy S/o Ginkala Pulla Reddy, Occ: Meson, R/o. H.No.8-176, Navipet (Vill & Mdl), Nizamabad ,Dist, has entered into an Agreement of Sale for purchase of below mentioned Schedule Property, from its lawful owner/s 1. Gunnu Kalpana,2.Gunnu Venkat Raghavan Goud & 3. Gunnu Vijay Raghavan, R/o. N-4, JB Residency, Pragathi Nagar, Nizamabad, Who are the legal heirs of the Deceased 1. Smt. Gunnu Pushpa (Original Property Owner) & 2. Gunnu Namdev Goud, the below property Purchased by Smt. Gunnu Pushpa through Regd. Sale Deed No. 4109/1994, Dt.25.08.1994, JSRO, Nizamabad, for a valid sale consideration, subsequently my client paid advance/part payment towards sale consideration to his vendor/s, herein.

Therefore, call upon general Public/ Banks/ financial institutions in particulars are hereby having any objections or any charge or claim over the said property, they may approach with relevant evidence/documents to the undersigned within 7 days of this publication, failing which my client will proceed with sale transaction and conclude the same by paying total amount and get it registration in favour of my client. Further if any objections received / raised will not be entertained.

**::: SCHEDULE PROPERTY :::**

The Open Plot No.453, Ext: 200.00 Sq.yds, lies in Sy.No.109/A, as per GPLP No.5/1989, situated at Laxmi Priya Nagar, Mubaraknagar (Vill) Nizamabad (Mdl& Dist), Within Municipal limits of Nizamabad.

**As Bounded By: North :** Plot No.452, South : Plot No.454, **East :** 33'.0" wide Road, **West :** Plot No.472

Sd/- E. JAYASIMHA, Advocate,
Nizamabad, Cell No.9490242033,

**పత్రిక ప్రకటన**

ఇందుమూలంగా సమస్త ప్రజానికి తెలియజేయునది ఏమనగా నాక్లయింటు శ్రీ దాడి ముత్యం తండ్రి దాడి సాయిలు, వయస్సు: 48 సం॥లు, వృత్తి: ప్రైవేటు ఉద్యోగి నివాసము. ఇంటి నె.8-88, బినోల గ్రామము, మం: నవీపేట్, జిల్లా నిజామాబాద్ గారు నిజామాబాద్ శివారు సర్వేనెంబర్ 862/అ, 953/ఇ, 954/అ/1, 954/ఆ, 954/అ2, 952/అ, 947/ఆ/3, 951/అ1/1, 952/ఆ, 953/ఆ మరియు 953/ఈ వార్డు నెం.(3), బ్లాక్ నెం.(3) లోని శుభం ఎన్‌క్లెవ్, ఫేజ్-2, గాయత్రినగర్, నిజామాబాద్ నందు గల ఓపెన్‌ప్లాటు నెం.(37) విస్తీర్ణము 163.17 చదరపు గజాలు లేదా 136.42 చదరపు మీటర్లు దీనికి హద్దులు ఉత్తరాన: ప్లాటు నెంబర్: 38, దక్షణమునకు: ప్లాటు నెం.36, తూర్పునకు: ప్లాటు నెంబర్: 56, పడమరకు : 30 ఫీట్ల రోడ్డు దిక్కులుగా ఉన్నట్టి ఓపెన్ ప్లాటు యజమానులు శ్రీమతి బెల్లాజి పోశవ్వ అలియాస్ రెడ్డి పోశవ్వ భర్త బి.రాములు అలియాస్ రామన్న, వయస్సు: 77 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసము: ఇంటి నెం.3-3-57, కోటగల్లి, నిజామాబాద్ గారి రిజిష్టర్డ్ జి.పి.ఎ. శ్రీ క్యాసారం గంగారెడ్డి తండ్రి కె.నర్సారెడ్డి, వయస్సు: 56 సం॥లు, వృత్తి వ్యవసాయము, నివాసము: ఇంటి నెం.3-6-55/3, కోటగల్లి, నిజామాబాద్ ద్వారా కొనుగోలు ఒప్పందము కుదుర్చుకొని తేది:16.10.2023 రోజున అడ్వాన్సు కొనుగోలు డబ్బులు రూ.50,000/- (యాభై వేయిల రూపాయలు మాత్రమే) చెల్లించినారు. కావున పైన తెలిపినటువంటి ఓపెన్ ప్లాటుకి సంబంధిచిన ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు లేక ఏవైనా లావాదేవిలు ఉన్నచో (10) రోజులలో క్రింద తెలిపిన న్యాయవాదులను తగు సాక్షాదారములతో మరియు తగిన పత్రములతో సంప్రదించగలరు. లేనిచో మా క్లయింటు రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలుచేయగలరు. ఆ తర్వాత ఎటువంటి ఆక్షేపణలు గాని లేదా అభ్యంతరాలు గాని పరిగణించబడవు.

**సం/- సి.హెచ్.బిక్షపతి, ఈ బాగీచరణ్, అందెల దీపక్, న్యాయవాదులు, నిజామాబాద్. సెల్: 9392013444**

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

### తూంపల్లికి చెందిన 200 మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు..



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్

సిరికొండ, నవంబర్ 1 : మండలంలోని తూంపల్లి గ్రామానికి చెందిన 200 మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ బీఆర్ఎస్‌లో చేరారు. తూంపల్లి గ్రామంలో బుధవారం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో వీరు పార్టీలో చేరగా.. ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి, ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం సంతోషంగా ఉందని జగన్ అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మలావత్ మాన్‌సింగ్, ఎంపీపీ సంగీతా రాజేందర్, వైస్ ఎంపీపీ తోట రాజన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఆకుల తిర్మల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సీనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు సుద్దపల్లి గురుకుల విద్యార్థిని

డిచ్‌పల్లి, నవంబర్ 1 : మండలంలోని సుద్దులం గురుకుల పాఠశాలకు చెందిన ఎల్.రాణి 45వ జాతీయస్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గోదావరి తెలిపారు. హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీలో గత నెల 16, 17వ తేదీల్లో నిర్వహించిన 10వ రాష్ట్ర సీనియర్ మహిళల సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి టోర్నమెంట్‌లోనే ఉత్తమ ఫిక్చర్‌గా ఎల్.రాణి ప్రత్యేక బహుమతి అందుకున్నట్లు తెలిపారు. ఈనెల 4 నుంచి 8వ తేదీ వరకు జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జరిగే జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థినిని ప్రిన్సిపాల్ తోపాటు అధ్యాపకులు అభినందించారు.

# తెలంగాణ రైతులు అదృష్టవంతులు

### వివిధ రాష్ట్రాల రైతుసంఘాల నేతల ప్రశంస



దొన్కల్ రైతులతో అఖిలభారత రైతుసంఘాలనేతలు

మోర్తాడ్, నవంబర్ 1: తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి వసతుల కల్పన మెరుగ్గా ఉందని అఖిల భారత రైతుసంఘాల నేతలు అన్నారు. మోర్తాడ్ మండలంలోని దొన్కల్‌లో గ్రామ రైతులను అఖిల భారత రైతు సంఘాల నేతలు బుధవారం కలిసి మాట్లాడారు. తమ రాష్ట్రాల్లో విద్యుత్ సరిగా ఉండదని, సాగునీటి వసతులు సరిగా ఉండవని.. ఆ కారణంగా భూమి ఉన్నా పంటలు పండించలేని పరిస్థితుల్లో ఉన్నాయని చెప్పారు. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, రైతుల కోసం చేస్తున్న పనులు, సంక్షేమపథకాలు అద్భుతంగా ఉన్నాయని, ఇటువంటి నాయకుడు దేశానికి అవసరమని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన రైతుసంఘాల నేతలు రఘునాథ్‌దాదా, రాఘువేంద్రకుమార్, సేవాసింగ్ ఆర్యా, రామగౌండర్, పరశురాంలక్ష్మణ్, మంగిరాల, అన్మంతరాజు, బాలసాహెబ్‌వాడ్కే, కోటపాటి నరసింహనాయుడు, దొన్కల్ రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్య అంచనాకు విద్యాసాధన సర్వే..

బాల్కొండ, నవంబర్ 1: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నవంబర్ 3న నిర్వహిస్తున్న రాష్ట్ర విద్యా సాధన సర్వే పరీక్షకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిద్ధం కావాలని మండల విద్యాధికారి రాజేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యాలను అంచనా వేయడానికి 3, 6, 9 తరగతుల విద్యార్థులకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర విద్యా సాధన సర్వే అనేది కేంద్ర విద్యాశాఖ ఆదేశాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని, ఈ నెల 3న రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి బాల్కొండ మండలంలో 53 పాఠశాలలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఐదు ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించామన్నారు. పరీక్ష నిర్వాహకులుగా డిగ్రీ విద్యార్థులను ఎంపిక చేశామని వివరించారు. అనంతరం పాఠశాలలోని పలు అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు శ్రీనివాస్, రమేశ్, రవికుమార్, విద్యార్థులకు, బాల్కొడ ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు, ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు, ప్రభాకర్, బాలరాజు, సతీశ్, రజిని, సుమలత, మహేశ్, కంప్యూటర్ ఆపరేటర్లు సుమన్, సద్గుణ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకం

■ అదనపు కలెక్టర్ యాదిరెడ్డి




కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ యాదిరెడ్డి

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 1 : ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఎంతో కీలకమని, ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని అదనపు కలెక్టర్ యాదిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో ఓటర్లకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు దేశ సంక్షేమానికి పునాదిలాంటిదని, దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరంద్ మాట్లాడుతూ.. మంచి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఓటుహక్కుపై విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన మొదటి ముగ్గురికి బహుమతులు అందజేశారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కళాకారుల బృందం తమ పాటలతో ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. నిజామాబాద్ సీబీసీ ఫీల్డ్ ఆఫీస్ ఎఫ్‌పీవో ధర్మానాయక్, గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి, స్వీప్ జిల్లా నోడల్ అధికారి సురేశ్, డీసీవో సింహాచలం ఓటు హక్కుపై ప్రసంగించారు.

## హ్యూమన్ రైట్స్ యాంటిక్రైమ్ అసోసియేషన్ మెంబర్‌గా మహేశ్‌కుమార్



ఖలీల్‌వాడి, నవంబర్ 1 : హ్యూమన్ రైట్స్ యాంటి క్రైమ్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యుడిగా నిజామాబాద్‌కు చెందిన పూల్గం మహేశ్ కుమార్‌ను నియమించారు. జాతీయ చైర్మన్ బోడ రాకేశ్ నాయక్ ఆదేశాల మేరకు రాష్ట్ర మెంబర్‌గా నియమించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం అందరూ సమానులేనని, కుల, మత, లింగ, రాజకీయ వివక్ష లేకుండా అందరికీ సమన్యాయం జరిగేందుకు కృషి చేస్తానని మహేశ్‌కుమార్ పేర్కొన్నారు.

## చిన్నారులకు సకాలంలో టీకాలు వేయాలి

రుద్రూర్/ కోటగిరి, నవంబర్ 1 : చిన్నారులకు సకాలంలో టీకాలు వేయాలని డాక్టర్ ఆయేషా సిద్ధిఖి సిబ్బందికి సూచించారు. రుద్రూర్ మండలం అక్బర్‌నగర్‌లోని పల్లె దవాఖానలో బుధవారం చేపట్టిన ఇమ్యూనైజేషన్ కార్యక్రమాన్ని ఆమె బుధవారం పరిశీలించారు. అనంతరం బాలింతలకు పలు సూచనలు చేశారు. కోటగిరి మండలం ఎత్తొండలో ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ పరిశీలించారు. చిన్నారులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సరోజ, ఆశలు స్రవంతి, అరుణ, కమల పాల్గొన్నారు.

## రేపు టీయూలో పురుషుల కబడ్డీ సెలక్షన్స్

డిచ్‌పల్లి, నవంబర్ 1 : టీయూ పరిధిలోని అంతర కళాశాలల పురుషుల కబడ్డీ జట్ల ఎంపికను టీయూలోని క్రీడా మైదానంలో ఈనెల 3న నిర్వహించనున్నట్లు క్రీడా విభాగం డైరెక్టర్ డాక్టర్ జి.బాలకిషన్ తెలిపారు. ఎంపికలకు టీయూ పరిధిలోని నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల డిగ్రీ కళాశాలలు, పీజీ కళాశాలలు, వృత్తి విద్యా కళాశాలలో చదువుతూ, 17 నుంచి 21 ఏండ్ల వయస్సు ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 9వ తేదీన తూర్పుగోదావరి జిల్లా కాకినాడలోని జేఎన్‌టీయూలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

ఎడపల్లి, నవంబర్ 1: మండల కేంద్రానికి చెందిన దువ్వ సుధాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతుడి స్నేహితులు బాధిత కుటుంబానికి బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. 1996-97 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు విరాళాలు పోగుచేసి రూ. 28వేలను మృతుడి భార్యకు అందజేశారు. సాయం అందజేసిన వారిలో మల్లెపూల శ్రీనివాస్, బచ్చు వేణు, చేపూర్ నరేందర్ గౌడ్, కళ లక్ష్మణ్, రఫీక్, నాయుడు పోతన్న, రాజేందర్ తదితరులు ఉన్నారు.

## రేపటి నుంచి 144 సెక్షన్

ఆర్మూర్, నవంబర్1: రాష్ట్ర ఎన్నిక షెడ్యూల్ -2023లో భాగంగా ఈనెల 3 నుంచి 11 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రకియ సందర్భంగా ఆర్మూర్ తహసీల్ కార్యాలయం (రిట్నరింగ్ ఆఫీసర్) పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సురేశ్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్ కార్యాలయ 500 మీటర్ల పరిధిలో ఐదుగురి కన్నా ఎక్కువ మంది గుమికూడవద్దని పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.